# నేడే సింగరేణి కార్మికులకు

# దీపావళి బోనస్

- రూ.358 కోట్లు విడుదల
- గత ఏడాది కన్నా ఇది రూ.50 కోట్లు అధికం
- ఒక్కొక్క కార్మికునికి రూ.93,750 బోనస్ చెల్లింపు
- ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన

**కొత్తగూడెం అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి:** దీపావళి బోనస్ గా పిలవబడే పి.ఎల్.ఆర్.ఎస్. (ప్రొడక్షన్ లింక్డ్ రివార్డ్ స్కీమ్) బోనస్ ను శుక్రవారం సింగరేణి కార్మికులకు చెల్లిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి మంత్రి భట్టి విక్రమార్క గురువారం సచివాలయంలో ప్రకటించారు. దీని కోసం సింగరేణి సంస్థ 358 కోట్ల రూపాయలను విడుదల చేయాలని సీఎండీ బలరామ్ ను ఆదేశించారు. గత ఏడాది చెల్లించిన దీపావళి బోనస్ కన్నా ఇది రూ.50 కోట్లు అధికం కావడం విశేషం. శుక్రవారం మధ్యాహ్నం కల్లా దీపావళి బోనస్ ను కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సిందిగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. దీపావళి బోనస్ కింద ఒక్కొక్క కార్మికుడు రూ.93,750 లు అందుకోనున్నారు. దీపావళి బోనస్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 40,000 మంది కార్మికులకు వర్తిస్తుంది. జే.బీ.సీ.సీ.ఐ. విధానాల్లో భాగంగా కంపెనీలు సాధించిన ఉత్పత్తి పరిమాణం ఆధారంగా కార్మికుల శ్రమకు ప్రోత్సాహకంగా ఈ బోనస్ ను చెల్లించే పద్ధతి గత కొన్నేళ్లుగా అమలులో ఉంటోంది. ఈ ఏడాది కూడా కోల్ ఇండియా స్థాయిలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా దీపావళి పండుగకు ముందే చెల్లింపులు జరిగేలా ఉపముఖ్యమంత్రి ఆదేశాలిచ్చారు.

ఈ నెలలో దీపావళి బోనస్ తో కలిపి కార్మికులకు దాదాపు రూ.1250 కోట్ల చెల్లింపులు :

కాగా ఇటీవలే సింగరేణి ఉద్యోగులందరికీ 33 శాతం లాభాల వాటా కింద 796 కోట్ల రూపాయలను కంపెనీ పంపిణీ చేసిన విషయం తెలిసిందే. ఒక్కొక్క కార్మికుడికి సగటున 1 లక్షా 90 వేల రూపాయలు అందాయి. అలాగే ఔట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.5 వేల చొప్పున చెల్లించారు. అలాగే పండుగ అడ్వాన్స్ కింద ఒక్కొక్క కార్మికునికి 25వేల రూపాయలు చొప్పున మరో 90 కోట్ల రూపాయలను కంపెనీ చెల్లించింది. ఇప్పుడు దీపావళి బోనస్ కింద ఒక్కొక్కరికి సగటున రూ.93,750లు లభిస్తాయి. మొత్తమ్మీద ఈ నెల రోజుల వ్యవధిలో దీపావళి బోనస్, లాభాల వాటా, పండుగ అడ్వాన్స్ కింద రూ.1250 కోట్ల ను కంపెనీ చెల్లించింది. ఈ విధంగా సగటున సింగరేణి ఉద్యోగులు ఈ నెల రోజుల కాలంలో ఒక్కొక్కరు సుమారు మూడు లక్షల రూపాయల వరకు అందుకున్నారు. బోనస్ చెల్లింపుపై తగు ఏర్పాటు చేయాలని సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ పర్సనల్ మరియు ఫైనాన్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఈ బోనస్ డబ్బులను దుబారా చేయవద్దని, ప్రభుత్వ పొదుపు సంస్థల్లో దాచుకోవాలని లేదా కుటుంబ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తగా వెచ్చించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.






# శౌరిని పరామర్శించిన

# కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య

**కొత్తగూడెం అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి:** టిపిసిసి సభ్యులు, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి ఇటీవల గుండెపోటుకి గురి కావడంతో ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స తీసుకొని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను డీసీసీ అధ్యక్షులు, ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు చింతిరియాల రవికుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఏలూరు కోటేశ్వరావు, సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వరరావు, ఓబిసి జిల్లా అధ్యక్షులు అల్లాడి నరసింహారావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బూసి పాండురంగ, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ కందుల వెంకటేశ్వరరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు తోట దేవి ప్రసన్న, కొత్తగూడెం నియోజకవర్గం మైనార్టీ అధ్యక్షులు మొహమ్మద్ గౌస్, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గద్దం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# నవభూమి

## జిల్లా అనుబంధం

25 అక్టోబర్,2024 శుక్రవారం పేజీలు:10

www.epaper.navabhoomi.in




# భద్రాద్రి జిల్లాకు చేరుకున్న రాష్ట్ర గవర్నర్

**కొత్తగూడెం అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ భద్రాద్రి జిల్లాలో తొలిసారి పర్యటిస్తున్నారు. జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కు గురువారం బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ కు చేరుకున్నారు. గవర్నర్ కు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్వాగతం పలికారు. పోలీసులు గవర్నర్ కు గౌరవ వందనం సమర్పించారు. శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఈవో రమాదేవి, అర్చక స్వాములు భద్రాచలం పర్యటనకు వచ్చిన గవర్నర్కు సాంప్రదాయపరంగా పూజలు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఐటీడీఏ పీవో, పినపాక ఎమ్మెల్యే, దేవస్థానం ఈవో, అధికారులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గవర్నర్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు పాల్గొన్నారు.

గవర్నర్కు ఘనస్వాగతం.. జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ జితేశ్ వి.పాటిల్, అధికారులు గురువారం ఘనస్వాగతం పలికారు.

సారపాకలోని ఐటీసీ అతిథిగృహంలో ఆయనకు మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం పోలీసుల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు. అంతకుముందు రోడ్డు మార్గంలో కొత్తగూడెం కలెక్టరేట్కు చేరుకున్నారు. ఇక్కడి నుంచి సారపాకకు బయల్దేరి వెళ్లారు. రాత్రికి సారపాకలోనే బస చేయనున్నారు. ఎస్పీ రోహిత్రాజ్, ఐటీడీఏ పీఓ రాహుల్, రామాలయం ఈఓ రమాదేవి పాల్గొన్నారు.

**నేడు కలెక్టరేట్కు రాక:** కలెక్టరేట్లో అన్ని శాఖల జిల్లా అధికారులతో శుక్రవారం నిర్వహించే సమావేశంలో గవర్నర్ పాల్గొంటారు. కవులు, కళాకారులు, వివిధ రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయి అవార్డులు అందుకున్న వారితో ఉదయం 10 గంటలకు సమావేశమవుతారు. వారితో కాసేపు మాట్లాడిన తర్వాత 11 గంటలకు ఖమ్మం బయలుదేరి వెళ్తారు.









# మాలల మహా పాదయాత్ర కరపత్ర ఆవిష్కరణ



**టేకులపల్లి అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి :** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేఖిస్తు ఈనెల 25న జాతీయ మాల మాహనాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పాదయాత్రను విజయవంతం చేయలని టేకులపల్లి మండల మాల మహానాడు అధ్యక్షులు కర్లపూడి సుందర్ పాల్ కోరా. ఈ పాదయాత్ర ఈనెల 25న భద్రాచలంలో ప్రారంభమై 27న టేకులపల్లి మండలం సులానగర్ లో ప్రవేశిస్తుంది. మండలంలో ఉన్న ప్రతి గ్రామం నుండి మాలలు ఈ పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమలో మాజీ ఎంపీటీసీ ఉండేటి ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ ఉండేటి బసవయ్య , దేవరాజు, తోడేటి యాకోబు, కొట్టే సురేష్, కుమ్మరి కిరణ్, బల్లెం ప్రకాశం, కాలే ప్రసాద్, రాసమళ్ళ నరసయ్య, మీసాల ఆదాము , బల్లెం పుష్పరాజ్, గారే పృద్వి , పల్లి అశోక్, ఊళ్ళోజీ ఉదయ్, కోప్పుల లక్ష్మిప్రసాద్, కర్లపూడి సునీల్, కొప్పుల సురేష్ బాబు, గుంటి భాస్కర్, దమళ్ళ చెన్నయ, పాల్గొన్నారు

# ఇల్లెందులో విస్తృతంగా బిజెపి సభ్యత్వ నమోదు



**ఇల్లెందు టౌన్ అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి:** భారతీయ జనతాపార్టి సభ్యత్వ నమోదు ఇల్లెందు నియోజకవర్గంలో విస్తృతంగా జరుగుతుంది. గురువారం నాటి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నర్సంపేట నియోజకవర్గ శాసనసభకు పోటిచేసిన పుల్లారావు కార్యకర్తలను కార్యోనుముకులను చేస్తూ సమావేశంలో మాట్లాడుతూ, నరేంద్రమోదీ నేడు ప్రపంచ నాయకుడుగా గుర్తింపబడి భారత్ ను విశ్వగురుగా నిలబెట్టారని, అగ్రగామి దేశంగా నేడు అవతిరించినదని, దీని వెనుక అకుంటిత దీక్షతో దేశ వ్యాపితంగా పనిచేస్తున్న కోట్లాది కార్యకర్తల అంకితభావమేనని అన్నారు. సామాన్యుడు సైతం ప్రధాని కాగలిగే అవకాశం ఒక్క భా.జ పా లోనే సాధ్యమని, భా.జ.పా. పూర్తిగా కార్యకర్తల పార్టి అని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన వాద్గానాలు అమలుచేయలేక, ప్రజలను ప్రక్కతోవ పట్టించటానికే హైడ్రా అనే కొత్త డ్రామాకు తెరలేపిందన్నారు. ఎన్నికల వాద్గానాలలో ఏ ఒకటి అమలు చేయలేక పోయిందని, రుణమాపిలో రైతులను దగా చేషిందని అన్నారు. నిరుద్యోగ భృతి ఊసే మరిచి యువతను మోసం చేసిందని అన్నారు. భా.జ.పా. పాలిత రాష్ట్రాలు అనేక సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కన్వీనర్ నాల్ల సోమసుందర్, నియోజకవర్గ కన్వీనర్ గోపికృష్ణ, భూక్య శ్రీనివాస,రజత్ కోరి, రామారావు, రామచంద్రయ్య, జాలే శ్రీనివాసు, రమణయ్య, రామచందరయ్య, బాగం రంగారావు, శివం, సంతు, పవన్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొట్లూరులో లబ్ధిదారులకు డబల్ బెడ్రూంలు

**హైదరాబాద్, అక్టోబర్ 24, నవభూమి ప్రతినిధి-** కొట్లూరులో డబల్ బెడ్రూంలో అర్హులైన లబ్దారులకు ఇవ్వడం జరిగింది కానీ అక్కడ చూస్తే చాలా లోపాలు ఉన్నాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ ఫసి హుస్సేన్ ఆరోపించారు

# ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన ఐటీడిఏ పీఓ రాహుల్

**కొత్తగూడెం (భద్రాచలం) అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి:** గిరిజన సంక్షేమ శాఖ గురుకులం పాఠశాల, కళాశాలలో చదివి నీట్ ఎంట్రెన్స్ పరీక్ష రాసి అత్యుత్తమ ర్యాంకులతో ఎంబిబిఎస్ లో సీటు సంపాదించడం చాలా గర్వకారణమని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం తన చాంబర్లో ఎంబిబిఎస్ లో సీట్ సంపాదించిన బాలికలను ఆయన అభినందిస్తూ ప్రోత్సాహకము కింద ఒక్కొక్కరికి ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుండి 50 వేల రూపాయల చెక్కులను అందించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలను అభినందిస్తూ ఇంతటితో చదువు అయిపోయిందని సంతోషించవద్దని బాగా చదివి పిజీలో సీట్లు సంపాదించి అత్యుత్తమ మార్కులతో డాక్టర్లుగా నియమితులై మీకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు అధ్యాపకులకు కళాశాలకు మీ గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఖాళీ సమయంలో తప్పనిసరిగా మీ కింది తరగతి పిల్లలకు తాత్కాలిక ఫ్యాకల్టీలుగా పనిచేసి తల్లిదండ్రుల మీద భారము మోపకుండా కొద్దో గొప్ప సంపాదించుకోవాలని ఆయన వారికి సూచిస్తూ మరి ఒకసారి అందరికీ అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, సున్నం రాంబాబు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఖమ్మం విజయలక్ష్మి, ఆర్ సి ఓ నాగార్జున రావు, ఏ సీఎంఓ రమణయ్య , బాలికల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల వివరాలు

వజ్రా వీరా కుమారి, పాలగుడి, గుండాల మండలం. (ఎంబిబిఎస్) ఎస్టీ ర్యాంక్ 267.

ఆల్ ఇండియా ర్యాంక్ 217,529.

స్టేట్ ర్యాంక్ 3192, కుడుముల సాత్విక,

భూటారు, ఏటూరు నాగారం మండలం.

(ఎంబిబిఎస్) ప్రభుత్వ మెడికల్ కళాశాల ములుగు. ఎస్టీ ర్యాంక్ 471, ఆల్ ఇండియా ర్యాంక్ 265590, స్టేట్ ర్యాంక్ 4675, పూణెం గీతాంజలి వెంకటాపురం మండలం. (ఎంబిబిఎస్) ప్రభుత్వ మెడికల్ కళాశాల ములుగు. ఎస్టీ రాంక్ 411, ఆల్ ఇండియా ర్యాంక్ 25 3182, స్టేట్ ర్యాంక్ 4274,, ఇర్పా అమృత తరణి, సాయి నగర్ కాలనీ, గుండాల. (ఎంబిబిఎస్) కామినేని ఎంబిబిఎస్ కళాశాల నార్కట్ పల్లి. ఎస్టీ ర్యాంక్ 453, ఆల్ ఇండియా ర్యాంక్ 2 62 251, స్టేట్ ర్యాంక్ 6340 సాధించారు









# ఏటిసి కోర్సుల అడ్మిషన్లకు 30 తుది గడువు

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
- 172 సీట్లకు గురువారం నాటికి 53 సీట్ల ఖాళీ
- అదనపు కలెక్టర్

**ఖమ్మం కలెక్టరేట్, నవభూమి,అక్టోబర్ 24:** ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు అక్టోబర్ 30 తుది గడువు అని, ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. గురువారం నాటికి 172 సీట్లలో 119 సీట్లు భర్తీ కాగా, 53 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ఏ.టి.సి. అడ్మిషన్స్ పొందేందుకు అక్టోబర్ 30 చివరి తేదీ అని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ttps://iti.telangana.gov.in ఆన్ లైన్ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి



మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి





**ఎర్రుపాలెం, నవభూమి, అక్టోబర్ 24 :** మండల పరిధిలోని మీనవోలు గ్రామంలోని పెట్రోల్ బంక్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. మృతుడు దుర్గారావు ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కృష్ణాజిల్లా కంచికచర్ల గ్రామానికి చెందిన వేముల దుర్గారావు (40)గా చెవిటికల్లు గ్రామంలో గ్రామంలో మటన్ షాప్ నిర్వహిస్తారని గుర్తించారు. ఇతనికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు, ఒక కుమారుడు ఉన్నారు. ప్రమాద సంఘటన చూసిన స్థానికులు వెంటనే108 తెలియ జేశారు. అంబులెన్స్ ద్వారా మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన వ్యక్తి దగ్గర 56,400 రూపాయల డబ్బులు ఉన్నట్లు, ఆ మొత్తాన్ని మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో గల స్టాఫ్ నర్స్ ఉమాకు అప్పగించి నట్లు పైలెట్ మణికుమార్, ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కృష్ణారెడ్డి తెలియ జేశారు.

# నవంబర్ 2లోపు కళాశాల వసతి గృహాలకు ఫర్నిచర్ ఇతరత్రా సరఫరాకు టెండర్లు దాఖలు చేయాలి: ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**ఖమ్మం నగరం, నవభూమి, అక్టోబర్ 24:** నవంబర్ 2 లోపు ఖమ్మం జిల్లాలో ఉన్న 11 కళాశాల వసతి గృహాలకు డైనింగ్ టేబుల్స్, డైనింగ్ బెంచీలు, మైక్ సెట్స్, ప్రెషర్ కుకర్స్, అల్మారాలు, వెట్ గ్రైండర్స్ సరఫరాకు ఆసక్తి గల టెండర్ దారులు సీల్డ్ టెండర్లు దాఖలు చేయాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల టెండర్ దారులు టెండర్ ఫారం లను ఉప సంచాలకుల వారి కార్యాలయం, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఖమ్మం నుంచి అక్టోబర్ 25 నుంచి నవంబర్ 2 వరకు కార్యాలయ పని వేళలో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు రుసుము చెల్లించి పొందాలని అన్నారు. సీల్డ్ టెండర్లను నవంబర్ 2 సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలని, టెండర్లు ప్రాజెక్టు అధికారి ఐటీడీఏ భద్రాచలం సమక్షంలో నవంబర్ 4న మధ్యాహ్నం 12 గంటలకు తెరుస్తారని, పూర్తి వివరాలకు 9440640070, 9441908672 ఫోన్ నెంబర్లకు ఉప సంచాలకుల కార్యాలయం, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, ఖమ్మం వారి కార్యాలయ పనివేళల్లో సంప్రదించాలని ప్రాజెక్ట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన బొర్రా తిరుపతయ్య



**ఏనుకూరు, నవభూమి, అక్టోబర్ 24 :** మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామానికి చెందిన రాయల వీరస్వామి, ఇస్సన్నపల్లి రాజారత్నం కుటుంబాలకు రాష్ట్ర హెల్త్ ట్రాన్స్పోర్ట్ అధికారి బొర్ర తిరుపతయ్య ఇరు కుటుంబాలకు 10,000 ఆర్థిక సహాయం అందజేశారు. వీరస్వామి, రాజారత్నం ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన రాష్ట్ర మెడికల్ ట్రాన్స్పోర్ట్ అధికారి బొర్రా తిరుపతయ్య మృతి చెందిన సంఘటన తెలుసుకొని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దశదిన కార్యక్రమాలకు ఆర్థిక సహాయంగా ఒక్క కుటుంబానికి 5000 చొప్పున 10000 రూపాయలు తిమ్మారావుపేట అంబేద్కర్ యూత్ సభ్యులచే సహాయం అందజేశారు.

# అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలపై అవగాహన

**టేకులపల్లి అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి :** అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతలపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ బద్దుతండలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలు, ఉపాధ్యాయ సిబ్బందికి అవగాహన సమావేశం, వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి మాట్లాడుతూ సంపూర్ణ ఆరోగ్యం కావాలంటే మానవ శరీరానికి సూక్ష్మ పోషకం అయిన అయోడిన్ ఎంతో ముఖ్యమని, అయోడిన్ లోపం వల్ల థైరాయిడ్ గ్రంధి పనిచేయక థైరాయిడ్ హార్మోన్ సరిగ్గా ఉత్పత్తి అవ్వదని తద్వారా శరీరంలో జీవక్రియలు తగ్గిపోయి ఆహారం శక్తిగా మారి ఖర్చుయిపోకుండా కొవ్వుగా నిలవజేయబడి, బరువు పెరుగుతారని, అలాగే గర్భధారణ సమస్యలు, బలహీనత, జ్ఞాపకశక్తి తగ్గడం, చదువులో ఆటల్లో పుట్టుకతో చెవుడు, మూగతనం, మరుగుజ్జుతనం, కండరాలు బిగుసుకుపోవడం, గాయిటర్ వ్యాధి వంటి ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున భారత ప్రభుత్వం అయోడిన్ చేర్చిన ఉప్పుని మాత్రమే అమ్మాలని ఆదేశించిందని అన్నారు. అందుకని ఉప్పు ప్యాకెట్ పై అయోడిన్ కలిపినట్లు నిర్ధారించే లోగో ఉన్న ఉప్పు ప్యాకెట్ మాత్రమే కొనుగోలు చేయాలని, దీనితోపాటు సహజంగా అయోడిన్ లభించే ఆహార పదార్థాలైన సముద్రపు చేపలు రొయ్యలు గుడ్లు, పాలు పాల పదార్థాలు అన్ని



రకాల తాజా ఆకుకూరలు, కాయకూరలు తదితర ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా కూడా అయోడిన్ లోపం రాకుండా నివారించుకోవచ్చని తెలిపారు. చివర్లో పిల్లలకు ఉప్పులో అయోడిన్ ఉందా లేదా తెలుసుకోవడానికి ఉప్పును ఎలా పరీక్షించాలో పిల్లలకు చూపించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిశాంత్ కృష్ణ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి ఆరోగ్య సహాయకురాలు స్వప్న, స్టాఫ్ నర్స్ భవాని, ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు కవిత, మంగమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

# డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి ఒక్కరికీ లాభం చేకూరేలా పాల వ్యాపారం నిర్వహించాలి
- పాలలో కొవ్వు శాతం పెంచేందుకు, వ్యాపార మెలకువలపై వచ్చే వారం పాడి రైతులకు శిక్షణ అందించాలి
- ఇందిరా మహిళా డైరీని సందర్శించి పాల అమ్మకాల వివరాలను తెలుసుకున్న కలెక్టర్

**ఎర్రుపాలెం, నవభూమి, అక్టోబర్ 24:** ఇందిరా మహిళా డైరీ లాభసాటిగా నడిపేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డైరీని సందర్శించి మహిళా పాడి రైతులతో పాల వ్యాపారంపై, రోజు వారీ పాల అమ్మకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరా మహిళా డైరీకు ఎన్ని గ్రామాల నుంచి ఎంత మంది పాడి రైతులు పాలు అందిస్తున్నారు, లీటర్ పాలకు ఎంత చెల్లిస్తున్నాం, పాల రవాణా ఎలా జరుగుతుంది, లీటర్ పాల ఉత్పత్తికి అవుతున్న ఖర్చు, పాలను ప్రాసెసింగ్ చేసే డైరీకి ఎంతకు అమ్ముతున్నది మొదలగు వివరాలను మహిళా సంఘాల సభ్యులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, డైరీ నిర్వహణలో ప్రతి అంశాన్ని వ్యాపార దృష్టితో చూడాలని, మనకు మంచి లాభాలు వస్తేనే మన స్వయం సహాయక సంఘాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. మంచి కొవ్వు ఉన్న పాలు పోసే పాడి రైతులు ఎటువంటి జాగ్రత్తలు పాటిస్తున్నారనే వివరాలు తెలుసుకుని మిగిలిన పాడి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. సంఘ సభ్యులకు ఆదాయం ఎలా పెంచాలి అనే ఆలోచనతో మనమంతా పని చేయాలని అన్నారు. పాలలో ఒక కొవ్వు శాతం పెరిగితే 8 రూపాయల ధర పెరుగుతుందని, ఈ అంశాన్ని పాడి రైతులు దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. స్వయం మహిళా సంఘం పరిధిలోని పాడి రైతులకు వచ్చే వారం పాల వ్యాపారం, కొవ్వు శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. పాల సేకరణ కోసం మొత్తం 5 కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. డైరీ నిర్వహణ వ్యాపారాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవాలని అన్నారు. విజయవంతంగా వ్యాపారం చేస్తున్న మహిళా సంఘాల అనుభవాలను తెలియజేయాలని, సాంకేతిక అంశాలతో కూడిన శిక్షణ అందించాలని అన్నారు. పాల వ్యాపారం ద్వారా ప్రతి మహిళ నెలకు దాదాపు 15 వేల వరకు సంపాదించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లా సమాఖ్య నుంచి కొంతమంది సభ్యులను, పాడి రైతులను ఎంపిక చేసి త్వరలో గుజరాత్ అమూల్ డైరీ పరిశీలనకు పంపడం జరుగుతుందని, అక్కడ వ్యవస్థను పరిశీలించి ఇక్కడ అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసుకున్న వివిధ వ్యాపార యూనిట్ల స్థితిగతుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మహిళలు వ్యాపార ఆలోచనా విధానం పెంచుకోవాలని కలెక్టర్ తెలిపారు. టీచర్ల భర్తీ జరిగిందని, ప్రైవేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించామని, ఆంగ్ల విద్యా బోధన కూడా జరుగుతుందని, ప్రభుత్వ బడులకు పిల్లలను పంపాలని కలెక్టర్ మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ శారద, ఇందిరా మహిళా డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, ఏ.పి.ఎం. కె. వేంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, సభ్యులు, మహిళా పాడి రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.










# కార్పోరేషన్‌లో కొత్తగా ఒక అక్రమ నిర్మాణం జరిగినా అత్యంత కఠిన చర్యలు

- నగరపాలక సంస్థ అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- శాస్త్రీయ విధానం ప్రకారం డివిజన్లకు పారిశుద్ధ్య సిబ్బంది కేటాయింపు
- పన్ను వసూళ్ల అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలి
- మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 24:** ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో అధికారులు విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ లో నగరపాలక సంస్థ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. పారిశుధ్య నిర్వహణ, చెత్త సేకరణ విధానం, ఖాళీ స్థలాలు, డ్రెయిన్ల మరమ్మత్తు పనుల గుర్తింపు, పారిశుధ్య కార్మికుల హాజరు, అక్రమ నిర్మాణాల సర్వే, వాణిజ్య భవనాల పన్ను అసెస్మెంట్, పన్ను వసూలు వంటి పలు అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. పారిశుధ్య నిర్వహణపై కలెక్టర్ సమీక్షిస్తూ నగరంలో డివిజన్ వారీగా కేటాయించిన పారిశుధ్య సిబ్బంది, ఎక్కువగా పారిశుధ్య ఇబ్బందులు వచ్చే డివిజన్, చెత్త తరలింపు చర్యలు మొదలగు వివరాలను తెలుసుకున్నారు. నగరంలో చాలా వరకు పారిశుధ్య సిబ్బంది లెక్కలు తప్పుగా నమోదవుతున్నాయని, క్షేత్ర స్థాయిలో పద్ధతి మార్చుకోని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి డివిజన్ కు కేటాయించిన పారిశుధ్య సిబ్బంది క్షేత్ర స్థాయి తనిఖీ సమయంలో తప్పనిసరిగా ఉండాలని, వారి హాజరు 95 శాతం పైగా ఉండాలని కలెక్టర్ అన్నారు. పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్దతిలో చేయాలని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించాలని, పారిశుధ్య ప్రణాళిక పకడ్బందీగా జరగాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇంటికి చెత్త బండి ఎప్పుడు వస్తుంది అనే షెడ్యూల్ తయారు చేయాలని, పారిశుధ్య సమస్యల కోసం సంప్రదించేందుకు మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ తో ఏర్పాటు చేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు సానుకూలంగా, మర్యాదతో స్పందించే విధంగా అధికారులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. డివిజన్ లో ఎటువంటి చెత్త వస్తుంది గమనించి నెల రోజులలో పారిశుధ్య ప్రొఫైల్ ప్రతి డివిజన్ కు తయారు చేయాలని అన్నారు. నగరం నగరపాలక సంస్థ పరిధిలో జ్యూస్ షాపులు, హోటల్స్, నాన్ వెజ్ దుకాణాలు, ఫంక్షన్ హాల్స్ మొదలగు వాణిజ్య కార్యకలాపాలు ఎక్కడ జరుగుతున్నాయి, అక్కడి నుంచి ఎటువంటి చెత్త వస్తుంది, రోడ్డుపైన ఆ చెత్త పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి డివిజన్ లో అపరిశుభ్రంగా ఉండే ప్రాంతాలను, హాట్ స్పాట్ లకు జియో ట్యాగ్ చేయాలని, ప్రతి నెలా కార్పొరేషన్ పరిధిలో 20 హాట్ స్పాట్ లను పూర్తి స్థాయిలో శుభ్రం చేసి, అక్కడ ముందు ఎలా ఉంది, తరువాత ఎలా ఉందో ఫోటోలు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. తడి చెత్త, పొడి చెత్త సెగ్రిగేషన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించి, ప్రజల్లో అవగాహన తేవాలని, నిబంధనల మేరకు ప్లాస్టిక్ బ్యాన్ అమలు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని అన్నారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన పరికరాలు అందించాలని, వారి హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది, ప్రతి ఒక్కరు ప్రణాళిక ప్రకారం పని చేస్తే పారిశుధ్య నిర్వహణ మెరుగవు తుందని అన్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంపై కలెక్టర్ సమీక్షిస్తూ, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాల సర్వే చేపట్టాలని, పునాదుల దశ, స్లాబ్ దశ, నిర్మాణం పూర్తయిన అక్రమ నిర్మాణాల వివరాలు సేకరించాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ దశలో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, అక్కడ అక్రమ నిర్మాణాలు తొలగించినట్లు డిస్ప్లే చేయాలని కలెక్టర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు చేస్తున్న బిల్డర్లు, కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ చేయాలని, ప్రభుత్వ నిర్మాణ పనులకు సంబంధించి ఎటువంటి కేటాయింపులు చేయవద్దని అన్నారు. రోడ్డు, ఫుట్ పాత్ ఆక్రమణల తొలగింపుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, ముందుగా నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగర వ్యాప్తంగా ఉన్న ఫ్లెక్సీ, హోర్డింగ్ బోర్డుల ముద్రణ వ్యాపారులకు కార్పొరేషన్ అనుమతి లేకుండా ఎక్కడ బహిరంగ ప్రదేశాలలో ఫ్లెక్సీలు ప్రదర్శించడానికి వీలులేదని స్పష్టమైన ఆదేశాలు అందించాలని కలెక్టర్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగం మానవత్వంతో పని చేయాలని, ఎక్కడ నోటీసులు ఇవ్వకుండా ఎటువంటి కూల్చివేతలకు పాల్పడవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాల గుర్తింపు విషయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని అన్నారు. అక్రమ భారీ నిర్మాణాలు నిర్మించే సమయంలో ఆపకుండా ఏం చేస్తున్నారని అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్పోరేషన్ పరిధిలో మరో అక్రమ కట్టడం జరిగితే సిబ్బంది పట్ల అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని, ఎటువంటి ఒత్తిడులకు లొంగవద్దని అన్నారు. లిరెవెన్యూ వసూళ్లపై కలెక్టర్ సమీక్షిస్తూలి అక్రమ హోర్డింగులు, ఫ్లెక్సీలపై భారీగా ఫైన్ విధించాలని కలెక్టర్ తెలిపారు. కార్పోరేషన్ పరిధిలో వసూళ్లు చేస్తున్న ఆస్తి పన్ను విలువ అసెస్మెంట్ పునఃపరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలో త్రాగునీటి సరఫరా బిల్లులను ఎప్పటికప్పుడు వసూలు చేయాలని, త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేయకపోతే తీసుకునే చర్యలను వివరించాలని అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అసిస్టెంట్ కమీషనర్ షఫీఉల్లా, మునిసిపల్ ఇఇ క్రిష్ణలాల్, ఏ.సి.పి. వసుంధర, పర్యవేక్షకులు విజయానంద్, శానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, రెవెన్యూ అధికారి జి. శ్రీనివాస రావు, సి సెక్షన్ పర్యవేక్షకులు కె. శ్రీనివాస రావు, బిల్డింగ్, శానిటరీ ఇన్స్పెక్టర్ లు, ఇంజినీరింగ్, అకౌంట్స్, మెప్మా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# రైల్ నిలయంలో జరిగిన రైల్వే అధికారుల సమావేశం

- పాల్గొన్న ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి









**ఖమ్మం, నవభూమి బ్యూరో, అక్టోబర్24:** గురువారం సికింద్రాబాద్లోని రైలు నిలయం లో జరిగిన సౌత్ సెంట్రల్ రైల్వే రైల్వే అధికారులు మరియు పార్లమెంట్ సభ్యులతో జరిగిన సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి పాల్గొన్నారు. రఘురాం రెడ్డి తమ పార్లమెంట్ పరిధిలోని ఉభయ జిల్లాలకి చెందిన పలు రైల్వే సమస్యలపై అధికారులతో చర్చించారు. ముఖ్యంగా సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు ప్రతిపాదించిన డోర్నకల్ టు మిర్యాలగూడ రైల్వే లైన్ మరియు డోర్నకల్ టు గద్వాల రైల్వే లైన్ ఖమ్మం జిల్లా ప్రజలకి మరి ముఖ్యంగా పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతులకు అన్యాయం జరుగుతుంది అని వాదించారు. ఈ ప్రాంత రైతులు ఇప్పటికే ఖమ్మం జిల్లా చుట్టుపక్కల ఉన్న జాతీయ రహదారులు 365ఎ,365 బి మరియు నాగపూర్ అమరావతి గ్రీన్ఫీల్డ్ హైవే, సీతారామ లెఫ్ట్ కెనాల్ , భక్త రామదాసు లిఫ్ట్ ఇరిగేషన్ కెనాల్ లాంటి ప్రాజెక్టులకు తమ భూమిని దారా దత్తం చేశారు . డోర్నకల్ టు విజయవాడ 3వ రైల్వే లైన్ కూడా ప్రారంభమైంది .దీనికి తోడుగా డోర్నకల్ టు మిర్యాలగూడ వయా పాపటపల్లి రైల్వే లైన్ అవసరం ఇంతవరకు ఉపయోగపడుతుంది అని సమీక్షించాల్సిందిగా కోరారు, ఈ రైల్వే లైన్ వల్ల పేద మధ్యతరగతి సన్నకారు రైతులు తమ భూమిని కోల్పోవడం తప్ప గొప్పగా ప్రయోజనం లేదని ప్రజలు భావిస్తున్నారు. ఈ ప్రతిపాదిత రైల్వే లైన్ అవసరం ఉన్న డోర్నకల్ ,మన్నెగూడెం, అబ్బాయి పాలెం,మరిపెడ మోతే ద్వారా విష్ణుపురం అనగా మిర్యాలగూడెం వరకు రైల్వే లైన్ వేయాలని రఘురామిరెడ్డి గట్టిగా ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకి గౌరవ వరంగల్ మరియు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు కూడా మద్దతు తెలిపారు. రఘురాం రెడ్డి తమ ఈ ప్రతిపాదనను సంబంధిత అధికారులతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి కూడా తెలియజేసి ఖమ్మం జిల్లా ప్రత్యేకంగా పాలేరు రైతులని కాపాడాల్సిందిగా కోరారు. ఈ ప్రతిపాదిత రైల్వే లైను అవసరమైన డోర్నకల్, మరిపెడ,మోతే నుండి విష్ణుపురం వరకు నిర్మించాలని ప్రతిపాదించారు. ఈ కొత్త ప్రతిపాదిత రైల్వే లైన్ వరంగల్ మరియు సూర్యాపేట నల్గొండ జిల్లా వాసులకి ఎంతో ఉపయోగపడుతూ ప్రభుత్వానికి అనగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ల్యాండ్ ఎక్విజేషన్ ఖర్చు కూడా తగ్గుతుంది అని తెలియజేశారు.

# మునగ సాగు...

## చిన్న,సన్నకారు రైతులకు బాగు

### జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రాయితీలు

### రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తాళ్లూరి రవి విజ్ఞప్తి



**జూలురుపాడు,అక్టోబర్ 24 (నవభూమి ప్రతినిధి)** మునగ పంట సాగు చిన్న సన్న కారు రైతులకు ఎంతో ఆర్థిక భరోసా కల్పిస్తుందని కేవలం కాయలు మాత్రమే కాకుండా ఆకు ను పొడిగా,గింజల నుంచి నూనె తీసి ఉపాధి పొందవచ్చునని ఆరోగ్య పరంగా ఎన్నో ఔషధ గుణాలున్నాయి. మునగ సాగు చేసి అధిక లాభాలు పొంద వచ్చని జూలూరుపాడు ఇన్చార్జి ఎంపీడీవో తాళ్లూరి రవి రైతులకు పిలుపునిచ్చారు. ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఎన్ఆర్జీఎస్ పథకం ద్వారా మునగ సాగు కోసం అందిస్తున్న ప్రోత్సాహకాల వివరాలను తెలిపారు. ఆరునెలల్లో మునగ కాయలు కోతకు వస్తాయని చెప్పారు.పామాయిల్ తోటలలో అంతర పంటగా సాగుచేసుకోవచ్చని ఎకరానికి వెయ్యి మొక్కలు నాటుకోవాలని,ఉపాధి హామీ పథకం లో మునగ సాగుకు చేసే కాలంలో లేబర్ కంపోనెంట్ ద్వారా 256రోజుల పనిదినాలకు 76,866 రూపాయలు,మెటీరియల్ కంపోనెంట్ కింద వెయ్యి మునగ మొక్కలు,ఊత కర్రలకు,గుంతలు తీసేందుకు 34,500 రూపాయలను ప్రభుత్వం రైతుల ఖాతాల్లో జామా చేస్తుందన్నారు. కేవలం రైతు దుక్కి సిద్ధం చేసుకోవటానికి కొద్ది పెట్టుబడి చాలన్నారు.ఎకరానికి వెయ్యి మొక్కలు నాటు కోవాలన్నారు.ప్రకృతి వైపరిత్యాలు వలన రైతులు సాగు చేసిన సంప్రదాయ పంటల లో పలు రకాలుగా నష్టం చవి చూడవలసి ఉంటుంది. మునగ పంట సాగును ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో ఈ జీ యస్ పథకం ద్వారా రైతులకు అవగాహన కలిగిస్తూ సాగును ప్రోత్సహించేందుకు సబ్సిడీ అందిస్తున్నామన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సన్న,చిన్నకారు, ఎస్సీ,ఎస్టీ రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక వృద్ధి పొందాలని తాళ్లూరి రవి కోరారు.

# నవంబర్ 5న స్థానిక సంస్థలలో వెనుకబాటుతనంపై ప్రజాభిప్రాయ సేకరణ

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, కలెక్టరేట్, నవభూమి, అక్టోబర్ 24 :** నవంబర్ 5న స్థానిక సంస్థలలో వెనుకబాటుతనంపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నామని, దీనిలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు, మేధావులు హాజరై వారి అభిప్రాయాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం స్వభావం ప్రభావాన్ని, సమకాలిన, క్షున్నమైన, అనుభవపూర్వక విచారణను నిర్వహించేందుకు ప్రత్యేక బీసీ కమిషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, నవంబర్ 5న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ప్రజల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, కుల సంఘాలు ప్రతినిధులు హాజరై తమ అభిప్రాయాలు తెలియజేయాలని, ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను, అభ్యర్థనలను వ్రాతపూర్వకంగా వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటు 6 సెట్లలో తెలుగు లేదా ఆంగ్లం, ఏదైనా భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్ కి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# 5వ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజన హక్కులను పరిరక్షించండి

- 75 ఎండ్ల స్వాతంత్ర భారతంలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఆదివాసీలు
- షెడ్యుల్ ఏరియాలో గిరిజన చట్టాలు పకడ్బందీగా అమలు చేయాలి
- పీసా (పిఈఁయస్ఏ) చట్టం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించి
- ఏజెన్సీ ప్రాంతంలో సహజ వనరుల ను కాపాడాలని
- ఐటిడిఎలను పరిపుష్టం చేయాలని గవర్నర్ విజ్ఞప్తి చేస్తున్నఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు మాజీ ఎంపిపి అరెం వరలక్ష్మి, రామయ్య





**జూలురుపాడు,అక్టోబర్ 24 (నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగంలో పన్నెండు షెడ్యూల్స్ పొందు పరిచారు.దానిలో 5వ షెడ్యుల్ లో షెడ్యూల్ ప్రాంతాల,తెగల పాలన కు సంబంధించిన అంశం పొందుపరిచారు.షెడ్యూల్ ప్రాంతంలో రాష్ట్రపతి ఉత్తర్వులు అమలు లో వుంటాయి.గిరిజన తెగల నివాస ప్రాంతాల లో మౌళిక సదుపాయాల కల్పన తో విద్యా,వైద్య,వ్యవసాయ రంగాలలో చేయూత ఆదివాసీ సలహా కమిటీల ఆధ్వర్యంలో స్వయం పాలన అధికారం తో పాటు భూమి హక్కుల రక్షణ

ఉపాధి కల్పన తో పాటు ఆర్థిక,సాంఘీక, రాజకీయ రంగాలలో తోడ్పాటు నిస్తూ ఆదివాసీలను జన జీవన స్రవంతిలోకి తీసుకురావడమే ఏకైక లక్ష్యం.రాష్ట్రం లో 5వ షెడ్యుల్ అమలులో ఉన్న ప్రాంతాల వ్యవహారాలన్నీ రాష్ట్ర గవర్నర్ పర్యవేక్షిస్తారు.గురు శుక్రవారాలలో ఆదివాసీల ముఖ్య పట్టణం భద్రాచలంలో గవర్నర్ పర్యటిస్తున్న సందర్భంగా ఏనుకూరు మండలానికి చెందిన ఆదివాసీ దంపతులు మాజీ ఎం పి పి అరెం వరలక్ష్మి,గిరిజన హక్కుల సాధన పోరాట నాయకులు అరెం రామయ్య గురువారం నవభూమి ప్రతినిధి తో ప్రత్యేకంగా మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కు పలు విజ్ఞాపనలు చేశారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల హక్కులు పరిరక్షించాలని,పకడ్బందీగా అమలు

చేయాలని కోరారు.గిరిజన సమగ్ర అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐ టి డి ఎ లు నిధులు లేక కునారిల్లితున్నయని ఆవేదన వ్యక్తంచేశారు.

ఒకప్పుడు ప్రభుత్వానికి సమాంతరంగా ఏజెన్సీ ప్రత్యేక డి ఎస్ సి పేరుతో గిరిజన నిరుద్యోగులకు ఉపాద్యాయ నియామకాల తో పాటు ఇతర శాఖలలో సైతం నియామకాలు జరిగేవి.ట్రైకార్ ద్వారా ఆదివాసీ యువతకు శిక్షణ తో పాటు ఆర్థిక సహాయం ద్వారా చేయూతనిచ్చి ఆదుకొనేవారు.

పాలక వర్గాలు గిరిజన ప్రత్యేక నిధులు కేటాయించకుండా ఐ టి డి ఎ లను నామ మాత్రం చేసి గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు.ఆదివాసీ సలహా మండలి ఏర్పాటు లేక ఏజెన్సీ ప్రాంతంలో అభివృద్ధి పథకాల అమలులో గిరిజనుల భాగస్వామ్యం కనుమరుగైందని అన్నారు.పీసా చట్టం సరిగా అమలు చేయక పోవుట వలన షెడ్యూల్ ప్రాంతంలో సహజ వనరులు అన్యాక్రాంతం అవుతున్నాయి.గిరిజన స్వయం పాలన మాటే వినిపించుటలేదని, గిరిజనుల భూములకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాష్ట్రపతి కి రాజ్యాంగం కల్పించిన అధికారాలను ఉపయోగించి రాష్ట్రంలో గవర్నర్ పర్యవేక్షణలో వున్న 5వ షెడ్యూల్ అమలు లో వున్న ప్రాంతాలలో గిరిజనుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేయాలని చట్టాలను పటిష్టంగా అమలు చేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని,ఆదివాసీల సమగ్ర అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గవర్నర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మునగ పంట సాగు చేపట్టండి.. ఆర్థిక వృద్ధి సాధించండి

- రైతులకు జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ విజ్ఞప్తి





**జూలూరుపాడు,అక్టోబర్ 24 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధి లోని వినోబానగర్ గ్రామపంచాయతీలో గురువారం ఎం పి డి ఓ తాళ్లూరి రవి ఆధ్వర్యంలో రైతులకు మునగ పంట సాగు వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలను వివరించే అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ కార్య క్రమానికి జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగ ఔషధ గుణాలు కలిగిన లాభదాయక పంట అని దీనిని అంతర పంట గా సాగు చేసుకోవచ్చని చీడపీడలు తక్కువ,కొద్దిపాటి ఖర్చుతో ఆరు నెలల వ్యవధిలో పంట చేతికొస్తుందని అన్నారు.కాయలు,ఆకులు,గింజలు ద్వారా రైతు అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు.మునగ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక ఆర్థిక రాయితీలు, ప్రోత్సాహకాలు కల్పిస్తుందన్నారు.ఉపాధి హామీ, ఐ కే పి ద్వారా రైతులను గుర్తించిన రైతులు ఎం పి డి ఓ ను సంప్రదించాలని రైతులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తారని అన్నారు.కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి తులసీ రాం, గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ రవి కుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి,రైతులు పాల్గొన్నారు.

# జైపూర్ మండలంలో మొబైల్ ఆఫ్ ఇన్స్పెక్షన్‌లో భాగంగా సందర్శన

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24 ( నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలోని ఇందారం గ్రామ పంచాయితిని మొబైల్ ఆఫ్ ఇన్స్పెక్షన్ లో భాగంగా మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు సందర్శించారు. గ్రామంలోని ఓహెచ్ఎస్ఆర్ ను సందర్శించి స్వచ్ఛమైన త్రాగు నీరు అందించాలని, క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయుట, ట్యాంకును శుభ్రం చేయించాలని పంచాయితీ కార్యదర్శికి సూచించారు. అనంతరం, ప్రభుత్వ పాటశాల ను సందర్శించి విద్యార్థులు హాజరుపై ప్రత్యేక శ్రద్ధవహించాలని, మద్యాహ్న భోజనంను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాద్యాయులు మరియు సిబ్బందికి సూచించారు. అంగన్వాడి కేంద్రమును పరిశీలించి పిల్లల హాజరు పట్టిక మరియు పోశాకాహారం మెన్యూ ప్రకారం అందిస్తున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం, పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి, రోడ్లపై ప్లాస్టిక్ లేకుండా శుభ్రం చేయించాలని గ్రామంలో ఎక్కడా ప్లాస్టిక్ చెత్త కనబడకుండా చూసుకోవాలని ప్రతీ రోజు రహదారులు మరియు మురుగు కాలువలను శుభ్రం చేయుట గ్రామ పంచాయితీ ట్రాక్టర్ ద్వారా ఇంటింటికి చెత్త సేకరణ వంటి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామంలోని రోడ్లపై ఖాళీ ప్రదేశాలలో ప్లాస్టిక్ చెత్త లేకుండా శుభ్రం చేయించాలని గ్రామంలో ఎక్కడా ప్లాస్టిక్ చెత్త కనబడకుండా చూసుకోవాలని, సేకరించిన డ్రై వేస్ట్‌ను,

# 1984 బ్యాచ్ కానిస్టేబుళ్ల ఆత్మీయ సమ్మేళనం



**ఖమ్మం (క్రైం), నవభూమి, అక్టోబర్ 24:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపికైన1984 బ్యాచ్ కానిస్టేబుళ్లు నగరంలోని ప్రవేటు హెటల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖమ్మం జిల్లాలో కానిస్టేబుల్స్‌గా ఉద్యోగం ప్రారంభించి హెడ్‌కానిస్టేబుల్, ఏఎస్ఐ, ఎస్ఐ హెూదాల్లో పలు పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం వేర్వేరు ప్రాంతాల్లో నివసిస్తున్న వీరందరనీ తోటి సహచరుల సహకారంతో నాలుగు దశాబ్దాల తర్వాత అందరూ కలుసుకుని ఆనందంగా గడిపారు. 105 మంది సివిల్ కానిస్టేబుల్స్ బ్యాచ్ లో ప్రస్తుతం 41 మంది సర్వీసులో ఉండగా 39 మంది ఉద్యోగ విరమణ పొందగా 25 మంది చనిపోవాడంతో చాలా కాలం తరువాత కుటుంబాలతో కలసి సేద తీరారు. ఈ కార్యక్రమానికి చనిపోయిన వారి కుటుంబాలను సైతం ఆహ్వానించి వారిని శాలువలతో సన్మానించారు. ఈ సందర్బంగా ఒకరినొకరు పలకరించుకుంటూ ఆత్మీయతను చాటుకున్నారు. గత స్మృతులతో ఆహ్లాదంగా గాడిపారు. పోలీస్ సర్వీస్ చేసుకున్న తీపి గుర్తుగా మేమంటోలు తయారు చేసుకొని ఒకరినొకరు బహుకరించుకున్నారు. మోహన్ రావు, రామచంద్రరావు, రాయప్ప, శ్రీశైలం, రహీమ్, శ్రీనివాసులు, మాదల శ్రీనివాసరావు, పూనాటి సత్యనారాయణ, ప్రత్యేక చొరవ తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి



**ఏనుకూరు, నవభూమి, అక్టోబర్ 24 :** సమగ్ర శిక్ష ఉద్యోగుల పట్ల ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఉద్యోగులందరినీ వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మెసెంజర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రగిరి రాష్ట్ర కోశాధికారి ఉపేందర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె చేస్తున్న సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టిపిసిసి అధ్యక్షుని హెూదాలో ఇచ్చిన హామీని గుర్తు చేశారు.హనుమకొండలో పాల్గొని సమగ్ర శిక్ష ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం నెల (30) రోజులలో రెగ్యులర్ చేస్తామని ఆలోపే బేసిక్ పే(మినిమం టైం స్కేల్) అమలు చేస్తామని చెప్పినట్టు తెలిపారు .ఇప్పటికి రాష్ట్రంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు 169 మంది వివిధ కారణాలతో ప్రాణాలు కోల్పోయిన ప్రభుత్వం చిల్లి గవ్వ కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా ఇచ్చిన హామీ ప్రకారం రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మె నోటీస్ ఇస్తామని తీర్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఇస్మాయిల్,జిల్లా ముఖ్య సలహాదారు సురేష్, (డిఇఓ) ఆఫీస్ సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కుంజ బిక్షం హత్య కేసులో నిందితుల రిమాండ్

**జూలురుపాడు,అక్టోబర్ 24 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని రాచబండ్ల కోయగూడెం గ్రామానికి చెందిన కుంజ బిక్షం సోమవారం హత్యకు గురయ్యారు.మృతుడి సోదరుడు అర్జున్ రావు ఫిర్యాదు మేరకు కుంజా ప్రవీణ్ కుమార్,మల్కం గంగయ్య లను అదుపులోకి తీసుకొని ఎస్ఐ రాణా ప్రతాప్ కేసు నమోదు చేసినారు. సి ఐ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో సమగ్ర విచారణ జరిపి నిందితులైన పైన పేర్కొన్న ఇరువురిని గురువారం రిమాండ్ నిమిత్తం కొత్తగూడెం కోర్టు నందు హాజరపరిచినట్లు తెలిపారు.

## మానవతా దృక్పథంతో పదివేల రూపాయల

# చెక్కును అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**ఖమ్మం,నవభూమి బ్యూరో, అక్టోబర్ 24:** మానవతా దృక్పథంతో సొంత ఊరు వెళ్తున్న దాసరి రమాదేవి అనే మహిళకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదివేల రూపాయలు చెక్కును అందజేశారు. మతిస్థిమితం నుంచి కోలుకున్న దాసరి రమాదేవి, తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులతో గురువారం మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా కలెక్టర్ ను కలిశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా పొంగులూరు గ్రామానికి చెందిన 35 సంవత్సరాల వయసు గల దాసరి రమాదేవి మతిస్థిమితం లేకుండా పెద్దగోపతి గ్రామంలో తిరుగుతుండగా, పోలీసు వారు అన్నం ఫౌండేషన్ కు ఆమెను అప్పగించగా, గత రెండున్నర సంవత్సరాలుగా బాగోగులు చూస్తూ చికిత్స అందించడం జరిగిందని, ప్రస్తుతం కోలుకొని కుటుంబ సభ్యుల వివరాలు తెలుపగా, కుటుంబ సభ్యులను సంప్రదించి ఇప్పుడు సొంత ఇంటికి తీసుకు వెళు తున్నారని అన్నం ఫౌండేషన్ స్థాపకులు అన్నం శ్రీనివాసరావు జిల్లా కలెక్టర్ కు వివరించారు. దాసరి రమాదేవి తల్లి దాసరి కుమారితో మాట్లాడి కుటుంబం నేపథ్యం వివరాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్ మానవతా దృక్పథంతో ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయల చెక్కును అందజేశారు. మతి స్థిమితం కోల్పోయిన సమయంలో చికిత్స అందించి, మా కుటుంబ సభ్యులతో నన్ను చేర్చిన అన్నం ఫౌండేషన్ కు, మానవతా దృక్పథంతో సహకారం అందించిన జిల్లా కలెక్టర్ కు దాసరి రమాదేవి, ఆమె కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నం ఫౌండేషన్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అన్నం శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో దాసరి రమాదేవి తల్లి దాసరి కుమారి, కుటుంబ సభ్యులు, తదితరులు ఉన్నారు.

# అక్రమ ఇసుక రవాణాను అరికట్టండి

**ములకలపల్లి అక్టోబర్ 24 నవభూమి:** ములకలపల్లి మండలం ముకమామిడి పంచాయతీలో కొంత కాలం నుండి కొంత మంది ట్రాక్టర్ల యజమానులు ట్రాక్టర్లతో సమీప ముకమామిడి పంచాయతీ రెవిన్యూ పరిధిలో గల వాగుల నుండి, కాలువల నుండి నాసిరకమైన ఇసుకను రాత్రి సమయంలో అక్రమంగా ఏకలవ్య స్కూల్ నిర్మాణానికి రవాణా చేస్తున్నారని, గత కొంతకాలం నుండి అక్రమ నాసిరకం ఇసుక రవాణా జరుగుతున్నది. ఈ విషయమై అనేకసార్లు తెలియపరిచిన వారిపై ఎటువంటి చర్య తీసుకోక పోవడంతో అనేక అనుమానాలకు దారితీస్తున్నాయని, ఈ విషయాన్ని పై సంబంధిత అధికారులకు తెలియపరిచిన అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోకపోవడంతో పంచాయితీ ప్రజలకు అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.అక్రమంగా నాసిరకం ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ల యజమానులను అడిగితే మాకు ఎమ్మెల్యే పర్మిషన్,ఎమ్మార్వో పర్మిట్ ఇచ్చారు అందుకనే తోలుచున్నామని పంచాయతీ ప్రజలకు నమ్మబలికారు. పంచాయతీ ప్రజలు నిజమేనని నమ్మడంతో ఈ అక్రమ రవాణా యదేచ్ఛగా జరుగుతున్నది కాబట్టి అక్రమ రావణా ను ఇప్పటికైనా ఆపాలని.ఏకలవ్య స్కూల్ నిర్మాణానికి ముకమామిడి రెవిన్యూ పరిధిలో ఉన్న చుట్టుపక్కల వాగుల కాలువల నుండి అక్రమంగా నాసి రకమైన ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్లను అరికట్టాలని నాసిరకం ఇసుకతో ఏకలవ్య స్కూల్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్ అధికారులపై చర్య తీసుకోవాలని, ముకమామిడి పంచాయతీ పీసా కమిటీ కార్యవర్గ సభ్యులు ములకలపల్లి మండల తహసిల్దార్ జి పుల్లారావు కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూకమమిడి పెసా ఉపాధ్యక్షులు పొడియం ప్రేమ్ కుమార్, కార్యదర్శి సున్నం వీరస్వామి, మెచ్చా నాగేష్, పున్నెం నవీన్, తర్సం చిట్టిబాబు, కాక బాబూరావు, భూక్యా అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# పశుగణన కార్యక్రమానికి సహకారం అందిచాలి

■ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్ 24:** పశుగణన కార్యక్రమంపై సమగ్ర సమాచార అందించి పశుసంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. 21వ అఖిలభారత పశుగణన పోస్టర్ను జిల్లాపశువైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం సంబంధిత శాఖ అధికారులతోకలిసికలెక్టర్ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25వతేదీ నుండి ఫిబ్రవరి 28వతేదీవరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమంద్వారా ఇంటిం టికివచ్చే ఎన్యుమరేటర్స్కుసహకరించిపశు గణన సమగ్రసమాచారాన్నిఅందించాలన్నా రు. రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికైచేపడుతున్నవివిధపథకాలద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదు పాయంకల్పించ బడుతుందన్నారు. పశుగణనసమాచారం సేకరణ కొరకు జనగామ జిల్లాలో 45న్యూమరేటర్స్ ఉండగా, 23 మంది సూపర్వైజర్లుతోపాటు జిల్లా నోడల్ అధికారి ఈ పశుగణన సర్వేలో పాల్గొంటున్నందున పశుపెంపకందారులు అధికారులకు సహక రించి సమగ్రసమాచారంఅందించి కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారి రాధాకిషన్, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాసిరకం పనులు చేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

■ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

**పాల్వంచ అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి:** నాసిరకం పనులు చేసే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు మున్సిపాలిటీ ఆదికారులను ఆదేశించారు. గురువారం పట్టణ పరిధి లోని పలు ప్రాంతాలలో అయన విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన లు చేశారు.

పాల్వంచ మున్సిపాలిటీ పరిధి లో గల చిన్న బంగారు జాల, గుడిపాడు, శ్రీనివాస్ కాలనీ, ఇందిరా కాలనీ, వనమా కాలనీ, కాంట్రాక్టర్స్ కాలనీలో సుమారు రెండు కోట్ల 28 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ, రోడ్స్ డ్రైన్లకు శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నాసి రకం పనులు చేస్తే కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని మండి పడ్డారు. పాల్వంచ కొత్తగూడెం రెండు పట్టణాలతో కలిపి కార్పొరేషన్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేద్దామని గడిచిన 10 నెలల కాలంలో అనేక నిధులు తీసుకొచ్చి, అనేక ప్రాంతాల్లో డ్రైన్లు రోడ్స్ ఏర్పాటు చేశామని 450 కోట్లతో ఔటర్ రింగ్ రోడ్డు విమానాశ్రయానికి ప్రతిపాదనలు పంపామని త్వరలోనే అనుమతులు వస్తాయనిఅన్నారు. అధికారులు మున్సిపాలిటీ స్లమ్ ఏరియాలో వారానికి ఒక్కసారైనా పర్యటన చేసి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, పారిశుద్ధం, మంచినీళ్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తాసిల్దార్ వివేక్ మున్సిపల్ కమిషనర్ డాకు నాయక్ మున్సిపల్ డిఈ, మిషన్ భగీరథ డిఈ, ఎలక్ట్రికల్ ఏడిఈ, సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, నూకల రంగారావు, సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసు మిల్లి సాయిబాబా, వీ సంశెట్టి పూర్ణచంద్రరావు, వీసంశెట్టి పద్మజ, దుగ్గిరాల సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, నేరళ్ల రమేష్, శనగరపు శ్రీనివాస్, వెంకటరామయ్య, ఎస్ కె రెహమాన్, ఎస్కే గౌస్, ఎస్కే కరీం, ఎస్కే కరీం , టిడిపి నాయకులు కనగాల అనంతరాములు, ఎలమర్తి అప్పారావు, ఎలమర్తి రవి, నరేందర్ ఆదినారాయణ, నిమ్మల రాంబాబు(సిపిఐంల్ ), ఎస్కే లాల్ పాషా, అల్లి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఎస్కే ఖాసీం తదితరులు పాల్గొన్నారు









# మారథాన్ రన్‌లో పతకం సాధించిన కానిస్టేబుల్‌ను అభినందించిన సీపీ



**ఖమ్మం (క్రైం), నవభూమి, అక్టోబర్ 24 :** ఢిల్లీ లో ఈనెల 20న జరిగిన వేదాంత హాఫ్ మారథాన్ రన్ లో పతకం సాధించిన కానిస్టేబుల్ పిల్లి రాజు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. గురువారం తన కార్యాలయంలో సదరు కానిస్టేబుల్ ను అభినందించి మాట్లాడారు. పోటీలో మొత్తం 36000 మంది పాల్గొనగా కానిస్టేబుల్ పిల్లి రాజు 01:53 నిముషాలలో లక్ష్యం పూర్తి చేసి మెడల్ సాధించారు. అంతేకాకుండా ఆగష్టు 28న ఎన్ఎండిసి మారాథోన్ హైదరాబాద్ రన్ 42 కిలోమీటర్ల పరుగులో కూడా రాజు పాల్గొని 04:42 నిముషాలు పూర్తి చేసి మెడల్ సాధించారు. క్రీడల పట్ల వున్న మక్కువతొ దేశంలో ఎక్కడ మారథాన్ రన్ జరిగిన పాల్గొని విజయం సాధించి జిల్లా కు పేరు తీసుకోని రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ రమణ మూర్తి, ఆర్ ఐ కామరాజు పాల్గొన్నారు.

# రాజుపాలెం సొసైటీలో రైతులకు ఖరీఫ్ రుణాలు మంజూరు



**ఎర్రుపాలెం, నవభూమి, అక్టోబర్ 24:** మండల పరిధిలోని రాజుపాలెం సొసైటీ పరిధిలోని రైతులకు ఖరీఫ్ రుణాల ను గురువారం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి,బ్యాంక్ మేనేజర్ ఎన్ దివ్య ల ఆధ్వర్యంలో రైతులకు అందించారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజుపాలెం సొసైటీ పరిధిలోని గతంలో లోను తీసుకున్న57 మంది రైతులకు 35 లక్షల రూపాయలు ఖరీపు రుణాలుగా అందించినట్లు తెలిపారు.ఈకార్యక్రమలో సూపర్వైజర్ సుధాకర్, సొసైటీ కార్యదర్శి బొగ్గుల శివారెడ్డి,కుంపటి శ్రీనివాసరావు,రైతులు, సిబ్బంది పాల్గొన్నారు

# సూరారం కాలనీ , రాజీవ్ గృహకల్ప నుంచి బస్సు సర్వీసులను పెంచాలని కోరుతూ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కు వినతిపత్రం

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 24:**(నవభూమి ప్రతినిధి) పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజబుల్డ్" సభ్యులు ఎమ్మెల్యే కెపివివేకానంద్ ని కలిసి సూరారంకాలనీ , రాజీవ్ గృహకల్ప నుంచి సికింద్రాబాద్, బాలానగర్ ప్రాంతాలకు బస్సు సర్వీసులను పునః ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ డిజబుల్డ్" సభ్యులు మాట్లాడుతూ కరోనాకు ముందు సూరారం కాలనీ నుంచి సికింద్రాబాద్ వరకు 20 బస్సు సర్వీసులు నడిపే వారని, కరోనా తర్వాత కేవలం సూరారం కాలనీ నుంచి ఆరు బస్సు సర్వీసులను మాత్రమే నడిపిస్తున్నారని, దీనితో సూరారం కాలనీ, రాజీవ్ గృహకల్ప ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే తీవ్ర అవస్తలు పడుతున్నారన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద డిపో మేనేజర్ తో ఫోన్లో మాట్లాడుతూ సూరారం ..

# అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 24 :** అర్హులైన నిరుపేదల అందరికీ ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. దండు ఆదినారాయణ కోరారు. గురువారం ఎన్టీఆర్ నగర్ లో బి కే ఎం యు మండల కార్యదర్శి పాలకుర్తి వీరయ్య అధ్యక్షతన బికేఎంయు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దండు ఆదినారాయణ మాట్లాడుతూ సత్తుపల్లి టౌన్ లో ఇళ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా కేసిఆర్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యమంత్రి అయిన దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి సత్తుపల్లిలో రాజీవ్ నగర్ కాలనీ నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం అదే పార్టీ నుంచి ముఖ్యమంత్రిగా ఉన్న ఎనుముల రేవంత్ రెడ్డి ఒరవడి కొనసాగించాలన్నారు. సత్తుపల్లి టౌన్ లో అర్హులైన పేదలను గుర్తించి ఇళ్ల స్థలాలు ఇవ్వడం తో పాటు ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలన్నారు. పేదలకు నిలువ నీడ నుంచి ఆదుకోవాలన్నారు. పేదలు 15 సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారన్నారు. ఏ ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం పేదల ఇబ్బందులు పాలు చేసిందన్నారు. డబల్ బెడ్ రూమ్ పేరుతో అతి కొద్ది మందికి ఇల్లు ఇచ్చి వేలాది మందికి మొండి చేయి చూపిందన్నారు. భూములు లేనటువంటి పేదలకు ఎన్నికల వాగ్దానంలో భాగంగా ప్రభుత్వం ఇస్తానన్న రూ. 12,000 వెంటనే ఇవ్వాలన్నారు. ఎన్టీఆర్ కాలనీ, వెంగళరావు



నగర్ సింగరేణి బాంబు బ్లాస్టింగ్ వల్ల ఇళ్లకు నష్టం జరిగిందన్నారు. పాత ఇళ్ల స్థానంలో కొత్త ఇల్లు నిర్మించేందుకు సింగరేణి సంస్థపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయలు పరిహారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మహిళా సమాఖ్య డివిజన్ అధ్యక్షులు ఎస్కే రంజాన్ బి, యువజన సమాఖ్య నాయకులు ఎస్కే హమీద్, బి అజయ్, హాయ్ ష, రమేష్, పర్సా శీను, సత్యవతి, తహరా, నాగమణి, మహేశ్వరి, చెన్నమ్మ, రాంబాబు, సత్యనారాయణ, లక్ష్మి, రాము, రమణ, వెంకటేశ్వరరావు, సతీష్, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం చెరువు గ్రామంలో పాఠశాల ప్రధాని గోడ కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే నాధుడే కరువు

**మోమిన్‌పేట అక్టోబర్ 23 నవభూమి ప్రతినిధి–** మోమిన్ పేట మండలంలోని దుర్గం చెరువు ప్రాథమి కొన్నత పాఠశాల కు ఉన్న ప్రహరీ గోడ కూలిపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు పట్టించుకునే నాధుడే కరువయ్యాడని స్థానికులు ఆరోపిస్తున్నారు చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్లాలంటే పాములు క్రింది కీటకాలు తేలు వంటివి వస్తున్నాయని ఉపాధ్యాయులు సైతం భయాందోళనలో గురి అవుతున్నారు గత ప్రభుత్వంలో పాఠశాల ప్రవారీ కూడా నిర్మాణానికి ప్రతిపాదన తయారు చేసిన ఇప్పటివరకు మంజూరు కాలేదు ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యాలయాళపై దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకై కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు గతంలో పనిచేసిన సర్పంచులు ఎంపీటీసీలు పట్టించుకోకపోవడం వల్లే ఇలాంటి దుస్థితి

# మిర్చి తోటలో కనిపించిన చిరుత పులి పిల్ల: పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు






**ఏనుకూరు, నవభూమి,అక్టోబర్ 24 :** మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామ సమీపంలో వెనిగండ్ల శ్రీహరి మిర్చి తోటలో చిరుత పులి పిల్ల హల్చల్ చేసింది. దీంతో రైతు వెనిగళ్ళ శ్రీహరి దానిని సెల్ ఫోన్లో చిత్రీకరించారు. వీడియో తీసి ఫారెస్ట్ అధికారులకు తెలపడంతో గురువారం అటవీ శాఖ అధికారులు వచ్చి పులి పిల్ల అడుగుజాడలను పరిశీలించి చిరుత పులి పిల్లగా ధ్రువీకరించారు. రైతులంతా అప్రమత్తంగా ఉండాలని మైకు ద్వారా సూచించారు. తోటలో చిరుత పులి పిల్ల కనిపించడంతో పెద్ద చిరుత ఏమైనా ఉందేమో అని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. రైతులంతా జాగ్రత్తలు వహించాలని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

# తరాల మమత మృతికి నివాళులర్పించిన మొగుళ్ళ కుమార్ గౌడ్

## కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగుళ్ళ కుమార్ గౌడ్

**జనగామ నవభూమి ప్రతినిధి అక్టోబర్24:** తరాల.మమత మృతికి కాంగ్రెస్పార్టీ నాయ కులు మొగుళ్ళకుమార్ గౌడ్ బుధవారం సాయంత్రం నివాళులర్పించారు.పాలకుర్తి మండలకేంద్రంలోని కాంగ్రెస్పార్టీ నాయకులు గ్రామమాజీ ఉపసర్పంచ్ తరాల.చంద్రబాబు అన్న భార్య మమత అనారోగ్యంతో మృతి చెందారు.ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులను మొగుళ్ళ.కుమార్ గౌడ్ కలసి పరామర్శించి ఓదార్చారు.

# కుమార్తెను వ్యభిచార కూపంలోకి నెట్టిన తల్లికి జీవిత ఖైదు

**రంగారెడ్డి జిల్లా-నవభూమి:** కుమార్తెను వ్యభిచార వృత్తిలోకి దింపిన మహిళకు న్యాయస్థానం జీవితఖైదుతోపాటు రూ.2,96,000 జరిమానా విధించింది. ఖమ్మం నగరానికి చెందిన ఓ మహిళ (35) భర్త చనిపోవడంతో ఇద్దరు కుమార్తెలతో కలిసి హైదరాబాద్లోని ఓ హెూటల్లో పనిచేసేది. విలాసాలకు అలవాటుపడ్డ ఆమె డబ్బు కోసం వ్యభిచార వృత్తి ఎంచుకుంది. ఆమె పెద్ద కుమార్తె(21) ప్రేమ వివాహం చేసుకొని భర్తతో కలిసి హయత్నగర్లో స్థిరపడింది. రెండో కుమార్తె(16)ను డబ్బుల కోసం వ్యభిచారం చేయాలని తల్లి బలవంతం చేయగా బాలిక నిరాకరించింది. ఈ క్రమంలో బాలికను ఖమ్మంలోనే వ్యభిచారం నిర్వహించే కుక్కల ఆశ(25)కు విక్రయించింది. చెర నుంచి తప్పించుకున్న బాలిక హయత్నగర్లో ఉండే అక్క ఇంటికి చేరుకుంది. ఆమె తల్లి, ఆశ మరికొందరు కలిసి హయత్నగర్కు వచ్చి బాలికను ఎత్తుకెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు వారిద్దరిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. కేసు విచారించిన రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు న్యాయమూర్తి హరీశ.. రెండో నిందితురాలైన బాలిక తల్లికి శిక్ష విధిస్తూ గురువారం తీర్పునిచ్చారు. బాధితురాలికి రూ.12లక్షలు పరిహారం మంజూరు చేశారు. ఆశ కోర్టుకు రానందున ఆమెపై బెయిలుకు వీల్లేని వారెంటు జారీ చేస్తూ విచారణను సోమవారానికి వాయిదా వేశారు.

# దారిలో నడవనీయకుండా అడ్డుపడుతున్న వారిపై చర్యలు తీసుకోండి

- ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేత
- ఎర్ర బోయినపల్లిలో ఓ రైతు ఆవేదన



**కల్లూరు, నవభూమి, అక్టోబర్ 24:** స్థానిక మండల పరిధిలోని చెన్నూరు రెవెన్యూ పరిధిలో, తమ పంట పొలానికి వెళ్ళనీయకుండా అడ్డుపడుతున్న దోమ తొట్టి రామకృష్ణ పై, చర్యలు తీసుకోవాలంటూ ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన బీరవల్లి వెంకటేశ్వరరావు, గురువారం ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం పలువురు గ్రామ రైతులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అనాదిగా రాకపోకలు కొనసాగిస్తున్న దారిలో తనను వెళ్ళనీయకుండా దుర్భసలాడుతూ, అడ్డుకుంటూ ఇబ్బందులకు గురి చేసన్నాడని తెలిపారు. అదే దారిలో నన్ను తప్ప మిగతా అందరిని నడిచేందుకు అనుమతిస్తూ, ఎలాంటి ఆటంకాలు కలిగించట్లేదని తనను మాత్రమే నడవద్దంటూ, తనపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్నాడని అన్నారు. ఈ విషయమై వెంటనే స్పందించి అనాదిగా వస్తున్న దారిలో పంట పొలానికి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని, అడ్డు తగులుతున్న రామకృష్ణ పై చర్యలు తీసుకోవాలని కోరారు. తన పొలానికి వెళ్లేందుకు అనుమతించకపోవడంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న పంటలు, పట్టించుకోక పోవడంతో తాను నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు స్పందించి తన సమస్యను పరిష్కరించాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావుతో పాటు ఆ గ్రామ రైతులు తాళ్ల రామకోటి, తాళ్ల అనిల్, ఆమర్లపూడి భూషణం, అమర్లపూడి దాసు, పోట్రు శ్రీనివాసరావు, బీరవల్లి నరసింహారావు తదితర రైతులు తన సమస్యను సమర్థిస్తూ తన వెంట వచ్చినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు.

# సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- యువత గంజాయికి బానిస కావొద్దు
- డిఎస్పి రవీందర్ రెడ్డి

**మణుగూరు అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి:** మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని శేషగిరి నగర్ లో మణుగూరు సబ్ డివిజనల్ పోలీస్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిటీ కాంటాక్ట్ అంటే ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేసేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ పేరుతో ప్రజలకు పోలీస్ దగ్గరగా ఉండడమేనని ఆయన అన్నారు. ప్రజలను భయపెట్టేందుకు ఈ కార్యక్రమం ఉద్దేశం కాదని ఆయన అన్నారు.అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి లాంటి నిషేధిత వస్తువులను కనుగొనడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మధ్యకాలంలో యువత గంజాయికి బానిసలు అవుతూ అనేక కుటుంబాలు బజారున పడుతున్నాయని, చదువుకునే విద్యార్థులే ప్రధానంగా గంజాయికి బానిసలుగా మారి అనేక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. యువత గంజాయికి బానిస కాకూడదని ఆయన తెలిపారు.గంజాయి, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. సైబర్ క్రైమ్ పట్ల మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ పరిసర ప్రాంతాల్లో నిషేధిత గంజాయి అమ్మిన ఎవరైనా సేవించిన పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.శేషగిరి నగర్ గ్రామంలో పోలీస్ బృందాలుగా ఏర్పడి ఇంటింటికి తిరుగుతూ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఆ ప్రాంతంలో తిరుగుచున్న టూవీలర్లను తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు సిఐ సతీష్ కుమార్, ఎస్సై మేడ ప్రసాద్, ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్, అశ్వాపురం ఎస్సై తిరుపతి, రాహుఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.









# గుంతల మయంగా మారిన నవాబుపేట శంకర్‌పల్లి రోడ్లు

- పెంచుకోని అధికార యంత్రాంగం

**వికారాబాద్ అక్టోబర్ 23 నవభూమి జిల్లా ప్రతినిధి-** గుంతల మయంగా మారిన నవాబుపేట రోడ్లు పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు నవాబ్ పేట్ మండలానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మైనింగ్ విషయంలో నవాబ్ పెట్ జిల్లాలోనే ప్రత్యేక స్థానం మండలం నుండి నిత్యం మైనింగ్ పేరిట కనిజ సంపద నిత్యం తరలిస్తూ కనీసం రోడ్లు వేయకుండా ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారు నవాపేట్ మరో కొకపేట అని ఎంతో మంది ఎన్నో సందర్భాలలో చెప్పారు.. కానీ వాస్తవానికి నవాపేట్ వెళ్తే మాత్రం మరో కొకపేట మాట అంటుంచితే... మారు మూల గ్రామంలో కూడా ఇంత దరిద్రంగా ఉండవేమో రోడ్లు అన్నట్టుగా ఉంది పరిస్థితి. నవాపేట్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి అత్యంత ప్రమాదకరంగా తయారయ్యింది.ఆ గుంతలలో కనీసం కంకర వేసి పుడ్చినా ఎంతో మందిని ప్రమాదాల బారి నుండి కాపాడిన వారవుతారు. ఇప్పటికైనాపాలకులు,అధికారులు స్పందస్తే బాగుంటుంది. రోజు వెళ్లే అధికారులు వల్ల కార్యాలయాలకు ఈ దారిలోనే వెళ్తారు. మండల కార్యాలయానికి సమీపంలోనే ఈ గుంతలుండటం గమనార్హం ఇప్పటికైనా సంబంధాధికారులు రోడ్డు మరమ్మతులు చేసి మైనింగ్ లారీలను రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరుతున్నారు

## మలేషియాలో పామాయిల్ తోటను సందర్శించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు







## పోటీ ప్రపంచంలో ఉద్యోగం కావాలంటే నైపుణ్యత అవసరం: సెంథిల్ కుమార్

**ఖమ్మం,నవభూమి,అక్టోబర్24:** ఖమ్మం నగరంలో సమర్ధనం ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో విట్స్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని సమర్ధనం దివ్యంగుల సంస్థ రిపోర్టింగ్ మేనేజర్ సెంథిల్ కుమార్ సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు . నేటి పోటీ ప్రపంచంలో నైపుణ్యత లేనిదే ఉద్యోగం రాదని . డిగ్రీ ఉన్నప్పటికీ కంప్యూటర్ , కమ్యూనికేషన్ స్కిల్స్ లేనట్లయితే ఉద్యోగంలో రానించలేరని కావున విద్యార్థులందరూ ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు . ఈ సందర్భంగా శిక్షణ కేంద్రం నిర్వాహకులను అభినందించారు . అనంతరం విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు , స్టడీ మెటీరియల్ లను అందించారు . ఈ కార్యక్రమంలో సమర్దానం దివ్యాంగుల సంస్థ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ నల్లపు శ్రావణ్ కుమార్ , శ్రీహరి , ఉమా శంకర్ , ఖమ్మం శిక్షణ కేంద్రం మేనేజర్ అఖిల తదితరులు పాల్గొన్నారు .






# హమాలీలకు కూలి రేట్లు పెంచాలి

- సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- టియుసిఐ జిల్లా అధ్యక్షులు వెంకన్న






**సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 24 :** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీలకు కూలి రేట్లు పెంచాలని (టియుసిఐ) ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు ఏ వెంకన్న, జిల్లా నాయకులు అమర్లపూడి శరత్ కోరారు. గురువారం నీలం రామచంద్రయ్య భవనంలో సత్తిబాబు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మాట్లాడుతూ హమాలీల సంక్షేమం కొరకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు.

హమాలీ కార్మికులు ఎండనక వాహనానక నిరంతరం కష్టపడి పనిచేస్తున్నారన్నారు. శ్రమ తగ్గ ఫలితం అందించడం లేదన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన వారికి ప్రభుత్వం నష్టపరిహారం అందించాలన్నారు. రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరల చూస్తే ఆకాశాన్ని తాగుతున్నాయన్నారు. అందుకు అనుగుణంగా హమాలి కూలి రేట్లు మాత్రం పెరగటం లేదన్నారు. చాలీచాలని ఆదాయంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హమాలి కూలి రేట్లు పెంచాలన్నారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. పనులు చేసే సమయంలో ప్రమాదాలు జరిగిన ఎడల వ్యాపారస్తుల నుంచి, ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ధారావత్ శ్రీనివాస్, బట్ట ఎంకన్న, సాంబయ్య, దారావత్ వెంకటేశ్వరరావు,మారేశ్వర రావు, సిహెచ్ రాధాకృష్ణ, శ్రీనివాసరావు,, ఆర్ సత్యనారాయణ, చింతం కృష్ణ, వాసం శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంచవలసిన

# బాధ్యత ఉపాధ్యాయులది

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి:** విద్యార్థులలో విద్యా సామర్థ్యాలు పెంచడానికి ఉపాధ్యాయులు 100 శాతం కృషి చేయాలని, దానికై ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారులు తగు ప్రణాళికలు రచించుకుని వాటిని సమర్థవంతంగా అమలుపరచాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. గురువారం కొత్తగూడెంలోని జిల్లా విద్యాశిక్షణా కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల మౌలిక వసతులపై పూర్తి దృష్టి పెట్టామని దీనికోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు నిధులు విడుదల చేశామని, వీటిని పాఠశాల పరిశుభ్రత కొరకు అలాగే దానికి సంబంధించిన సామాన్లు కొనుగోలుకు మాత్రమే వినియోగించాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ఈ పనులను పాఠశాలలో నిర్వహించాలని తెలిపారు. పదవ తరగతి పరీక్షల గురించి చివరి రెండు నెలల్లో ప్రణాళికలు రచించడం కాకుండా మొదటి నుండే ప్రణాళిక బద్ధంగా పిల్లలను చదివించి పరీక్షలకు సమాయత్వం చేయటం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు. పాఠశాలల్లో ఔషధ మొక్కలు అలాగే అవసరమైనటువంటి ఇతర మొక్కలను ఏర్పాటు చేయటానికి ప్రధానోపాధ్యాయులు చేసిన కృషిని అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో త్వరలో పాఠశాల వ్యవసాయం అనే కార్యక్రమాన్ని కూడా తీసుకుంటామని దానికి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ సహకరించాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో పిల్లలకు ఇంటి వద్ద రాత పనిని ప్రోత్సహించిన కొరకు వారికి నోటు పుస్తకాలను అందిస్తున్నామని ఈ నోటు పుస్తకాలు ఏ విధంగా ఉపయోగించాలి అనే అంశం మీద జిల్లా రిసోర్స్ గ్రూప్ పని చేసిందని వాటిని సమర్థవంతంగా వినియోగింప చేయటం కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారుల బాధ్యత అని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ఆయా తరగతికి సంబంధించిన మౌలిక భాష మరియు మిడత సామర్థ్యాలను అభివృద్ధి చేసి జిల్లాలో మౌలిక భాష, గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ మంచి ఫలితాలు సాధించాలని అందుకు అవసరమైనటువంటి సహాయ సహకారాలు జిల్లా నుండి అప్పనసరిగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం. వెంకటేశ్వర చారి, ప్రభుత్వ పరిష్కల సహాయ కమిషనర్ మాధవరావు, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్, జిల్లా సైన్స్ అధికారి చలపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## శాసన మండలిలో గొంతుకవుతా

# 10 లక్షల ఇన్సూరెన్స్, హెల్త్ కార్డులు

- రిటైర్డ్ ఉద్యోగులకు తక్షణమే బెనిఫిట్స్, రియంబర్స్మెంట్ నిధుల విడుదల కోసం కృషి

**జన్నారం,నవభూమి:-** కరీంనగర్, మెదక్, నిజాంబాద్,ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు విస్తృత ప్రచారం చేస్తున్నారు. పలు కళాశాల విద్యార్థిని విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కళాశాల యాజమాన్యలతో మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు తెలపాలని కోరుతున్నారు. ఎం ఎల్సీ ప్రచారంలో ప్రైవేట్ టీచర్ల సంక్షేమం కోసం పాటుపడతానని అన్నారు. 10లక్షల ఇన్సూరెన్స్, హెల్త్ కార్డు, రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్, విద్యార్థులకు



ఉద్యాగాలు, నిరుద్యోగ భృతి, ఫీజు రియాంబర్సుమెంట్ నిధుల విడుదల కోసం కృషి చేస్తానని తెలుపుతున్నారు. ఎం ఎల్సి గా గెలిపించి శాసనమండలికి పంపిస్తే ఒక గొంతుకగా కొట్లాడుతానని కోరుతున్నారు. అర్హులైన వారందరూ ఉపాధ్యాయులు, నిరుద్యోగులు నవంబర్ ఆరులోగా ఎమ్మెల్సీ ఓటర్గా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. 30 సంవత్సరాలుగా విద్య వ్యాప్తి కోసం ఎంతో కృషి చేస్తున్నానని ప్రైవేట్ విద్యాసంస్థలు నిరుద్యోగ యువకుల భవిష్యత్తు కోసం కృషి చేస్తానని తనను ఆదరించాలని కోరారు.

# గున్న భీమయ్య యాదవ్‌ను పరామర్శించిన మాజీ మంత్రి శంకర్ రావు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ఎలికట్ట గ్రామానికి చెందిన గున్న భీమయ్య యాదవ్ పెద్ద కుమారుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు గున్న మల్లేష్ యాదవ్ ఆకస్మిక మృతి పట్ల మాజీ మంత్రి శంకర్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ రోజు ఎలికట్ట గ్రామంలోని వారి స్వగృహంలో తండ్రి గున్న భీమయ్య యాదవ్ ను మాజీ మంత్రి వర్యులు శంకర్ రావు పరామర్శించారు. వారి కుమారుడి మృతికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు షాద్ నగర్ ప్రముఖ న్యాయవాధి మోముల బసప్ప, జాంగారి రవి, అన్నారం యాదగిరి, సురేష్ ,మూర్తి తదితరులు గున్న బీమయ్యను పరామర్శించారు.

# మొగిలిగిద్దకు వచ్చిన చండీ ఉపాసకులు ఎన్టీవీ కోటి దీపోత్సవం ప్రధాన అర్చకులు రేపల్లి రాజేష్ శర్మ



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** మొగిలిగిద్ద గ్రామంలోని స్వగృహంకు వచ్చిన చండీ ఉపాసకులు శ్రీశ్రీశ్రీ పల్లి రేపల్లి రాజు శర్మ గారు మా ఇంటికి వచ్చిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఆ తర్వాత స్వామివారిచే ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మన గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు, మంజూరు చేయాలని మంత్రులకు వినతి పత్రం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్

**నర్సాపూర్ నవభూమి:** మండలంలోని పలు గ్రామాలకు అభివృద్ధి పనుల నిమిత్తం నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ,కొండ సురేఖ లకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండలం మీదుగా మెదక్ వెళ్తున్న తరుణంలో వారికి ఘన స్వాగతం పలికి అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి రామ్ రెడ్డి మండల గౌడ సంఘం అధ్యక్షులు నాయిని వెంకట్ గౌడ్ దేవన్నగారి శేఖర్ మహేశ్వర్ రెడ్డి చింతల బాలరాజ్ శ్రీశైలం మరెల్లి అనిల్ ఆగం గౌడ్ బధ్యానాయక్ నెల్లి రాజు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# యూనియన్‌పై నిందలు వేస్తే ఊరుకొనేది లేదు - సీఐటీయూ

**రామకృష్ణాపూర్ అక్టోబరు 24 నవభూమి:** సింగరేణి స్థలం కబ్జా ప్రస్తావనలో యూనియన్ పై నిందలు వేస్తే ఊరుకొనేది లేదని సీఐటీయూ నాయకులు హెచ్చరించారు. గురువారం స్థానిక వార్డు లో ఏర్పాటు చేసిన సమావేశంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకటస్వామి మాట్లాడారు. స్థానిక 22వ వార్డులో డిఎంఎఫ్ టి నిధులతో రోడ్డు వేస్తే ఒక యూనియన్ అడ్డుకుంటుందని ప్రచారం చేస్తున్న స్థానిక కౌన్సిలర్ భర్త పద్ధతి మార్చుకోవాలని హెచ్చరించారు. గతంలోనూ ఆ యూనియన్ ఆఫీసు ఖాళీ జాగాలో కబ్జా కొరకు ప్రయత్నం చేశాడని యాజమాన్యం అనుమతి లేకుండా చెట్లను కొట్టివేయడం సరికాదు అన్నందుకు యూనియన్ పై నిందలు వేస్తూ అక్కడి స్థానికులను తనకు అనుగుణంగా రెచ్చగొడుతూ మాట్లాడిస్తూ ప్రచారం చేసే విధానాలు సరైనవి కాదని మండిపడ్డారు. యూనియన్ గా అడ్డుకుంటే దేనికైనా సిద్ధంగా ఉంటామని, నిరూపించకపోతే తాను దేనికి సిద్ధంగా ఉంటారో ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. కౌన్సిలర్ భర్తగా తాను పర్యవేక్షిస్తూ వార్డులో ఉన్న సమస్యలపై ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి



పరిష్కరించడంలో శ్రద్ధ చూపాలని, అవసరమైతే ఈ సమస్యను ప్రజాప్రతినిధుల ఎదుట మాట్లాడడానికి సైతం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, ఆలవాల సంజీవ్, వెంకటేష్, శ్రీధర్,దొండ నవీన్ స్థానిక ప్రజలు ఉన్నారు.

# నిందా ఆరోపణలతో సామాజిక సేవను ఆపలేరు

■ ఎమ్మెస్సార్ యువ సేన అధ్యక్షుడు మన్నె సాయి చరణ్




**నర్సాపూర్ నవభూమి:** నాపై అనవసరంగా అసత్య ఆరోపణలు, దుష్ప్రచారం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు ఎమ్మెస్సార్ యువసేన అధ్యక్షుడు మన్నె సాయి చరణ్ తెలిపారు.నాకు మన రాష్ట్రం తో పాటు ఇతర రాష్ట్రంలో వ్యాపారాలు ఉన్నాయి.భాజాప్త ప్రభుత్వనికి ఆస్తి పన్ను చెలిస్తున్న.నన్ను వ్యక్తిగత0గా ఎదురు కో లేక న పై , నేను చేస్తున్న సేవ కార్యక్రమల పై నిందా ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వారిని వదిలి పెట్టె ప్రసక్తేలేదని న్యాయ పరంగా ఎదురుకుంటానని ఎమ్మెస్సార్ యువ సేన అధ్యక్షుడు మన్నే సాయి చరణ్ అన్నారు.గురువారం నాడు తనపై అసత్య తప్పుడు ఆరోపణల తో ఓ ఛానల్ , మరియు ఓ పత్రిక లో ప్రసారం కథనం పై కొల్చారం పోలిస్ స్టేషన్ లో ఎస్సై



మహమ్మద్ గౌస్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సాయి చరణ్ మాట్లాడుతూ సేవ కార్యక్రమాలు చేస్తే..ఇలా దుష్ప్రచారం చేయడం ఏంటని ప్రశ్నించారు. అందరి దగ్గర డబ్బులు ఉన్నాయి కానీ ఎవరు సేవ కార్యక్రమలు చెయ్యరు. చేసే వల్ల పై తప్పుడు ఆరోపణలు చేయడం ఏమిటని అన్నారు.పూర్తి ఆధారాల తో వచ్చాను, మీ దగ్గర ఏ ఆధారాల తో న పై తప్పుడు కథనాలు ప్రసారం చేశారు చూపాలని డిమాండు చేశారు. నేను ప్రభుత్వానికి మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరానికి ప్రభుత్వానికి 5 లక్షల 80 వేల రూపాయలు ఆస్తి పన్ను చెల్లిస్తున్నానని అన్నారు నేను దుర్గమ్మ భక్తుడనని దుర్గామాత దేవీ నవరాత్రి ఉత్సవాలలో కొన్ని గ్రామాలలో దుర్గామాత ఉత్సవాలకు విరాళాలు చెల్లించినానని కొందరు కావాలని నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వెల్లడించారు నేను ఎలాంటి సైబర్ నేరాలకు పాల్పడలేదని అలాంటివి ఉంటే ప్రభుత్వపరంగా పోలీస్ శాఖ చూసుకుంటుందని ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్న వారి వెనుక ఏ రాజకీయ కుట్రలు ఉన్నాయో లేదా కావాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నారో అర్థం కావడం లేదని అన్నారు. వారం రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాకు టెండర్ లో రెండు వైన్స్ లు వచ్చిన సంగతి మీకు అందరికీ తెలుసు కదా అని వెల్లడించారు తన పై తప్పుడు ప్రసారం చేసిన ఛానల్ ,పత్రిక, పై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి నట్లు తెలిపారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల కట్టడి

■ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీస్ లతో సమానం.కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్

**కాటారం,అక్టోబర్ 24 నవభూమి ప్రతినిధి:** కాటారం మండలం లోని గుమ్మల్లపల్లి గ్రామంలో గురువారం రోజున ప్రజలకు,వ్యాపారస్తులకు కాటారం ఎస్ఐ అభినవ్ సీసీ కెమెరాల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని,నేరాలను కట్టడి చేయవచ్చని కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ నేరాల నియంత్రణ,శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు.గుమ్మల్లపల్లి గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు,వ్యాపారస్తులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని,దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు,దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు.ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని,ప్రతీ గ్రామంలో ప్రధాన కూడళ్లలో దాతల సహకారంతో సీసీ కెమెరా లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.సీసీ కెమెరాల ఏర్పాటుతో నేర




నియంత్రణ సాధ్యమవుతుందని,నేరాలకు గాని, అసాంఘిక కార్యక్రమాలు జరిగినప్పుడు సంబంధిత నిందితులను త్వరగ గుర్తించేందుకు వీలు ఉంటుందన్నారు.సీసీ కెమెరా లను ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలకు మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.